చందుర్తి: అనంతపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు, గ్రామంలో వృద్ధురాలినిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేద్దాం

రుద్రంగి: చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, వేములవాడ: 25వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ గూడూరు లక్ష్మీమధు

- బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపిద్దాం
- బీఆర్ఎస్ నేతల ఇంటింటా ప్రచారం

వేములవాడ, అక్టోబర్ 18: ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేసిన సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేద్దామని వేములవాడ పురపాలక సంఘం కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, నరాల శేఖర్, గూడూరు లక్ష్మీ మధు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని మూడో వార్డులో కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, 21వ వార్డులో కౌన్సిలర్ నరాల శేఖర్, 25వ వార్డులో కౌన్సిలర్ గూడూరి లక్ష్మీ మధు, జాతర గ్రౌండ్‌లో మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకటేశం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలను అందించిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన కేసీఆర్ నాయకత్వంలో పనిచేసేందుకు వస్తున్న వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆటో యూనియన్ డివిజన్ అధ్యక్షుడు దేవరాజు, నాయకులు నేరెళ్ల శ్రీధర్‌గౌడ్, పులి రవి, ఎండీ లాలూ, షేక్ అన్వర్, లింగంపల్లి శంకర్, నర్సయ్య, మైసయ్య, శ్రీనివాస్, భవాని, తార ఉన్నారు.

ప్రగతిని చూసి పట్టం కట్టండి

చందుర్తి, అక్టోబర్ 18: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో సాధించిన ప్రగతిని చూసి మారోమారు పనిచేసే ప్రభుత్వానికి పట్టంకట్టాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య పేర్కొన్నారు. బుధవారం అనంతపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నేతలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూసి వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇక్కడ కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్, ఎంపీటీసీ దారం కావ్యశ్రీ బాల్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు పోతురాజు నాగేశం, గుడిసె రమేశ్, రైతు బంధు సమితి డైరెక్టర్ బొప్ప వెంకటి, సర్పంచులు దమ్మ ఆనందం, రాపెల్లి గంగాధర్, మాజీ సర్పంచులు సంటి బాబురావు, ఐతం అంజయ్య, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు, అనంతుల మోహన్, సీనియర్ నేతలు ఈర్లపల్లి రాజు, బైరగోని రమేశ్, నాయకులు నాల్మస్ వెంకట్ రెడ్డి, ఐతం శ్రీనివాస్, మెరుపుల పరశురాములు, జువ్వాడి మధుసూదన్‌రావు, ఐతం తిరుపతి, ఐతం మహేశ్, ఐతం నర్సయ్య, మెరుపుల నారాయణ, అంబాల రాజమల్లు, తోట్ల మోహన్, సిరిగిరి సుధాకర్, నీరటి కిరణ్ పాల్గొన్నారు.

చల్మెడకు మద్దతుగా రుద్రంగిలో ప్రచారం

రుద్రంగి, అక్టోబర్ 18: గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో నాయకులతో కలిసి వారు చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండ వర్ణాల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ప్రభుత్వం సరికొత్త సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నదన్నారు. బంగారు తెలంగాణ కోసం అహర్నిషలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. గోదావరి జలాలతో ఏడాదికి రెండు పంటలతో ఈ ప్రాంతం సుభిక్షం అవుతుందన్నారు. చేతి నిండా పని దొరుకుతుందని, గల్ఫ్‌కు వలసలు తగ్గుతాయని చెప్పారు. కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగించే ప్రజల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావును కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ కంటె రెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు జమీలా బేగం, నాయకులు గంగం మహేశ్, మంచె రాజేశం, కొమురె శంకర్, కేసీరెడ్డి నర్సారెడ్డి, చెప్యాల గణేశ్, దయ్యాల కమలాకర్, అంబటి గంగాధర్, మాడిశెట్టి ఆనందం, సతీశ్, భూమక్క, నారాయణ, రవి, బాబా, ఉప్పులూటి గణేశ్, లక్ష్మణ్, గంగారాజం, ప్రశాంత్, చంద్రయ్య, నర్సయ్య, రమేశ్, నారాయణ, రాజేశం, గంగాధర్, గంగారెడ్డి, మోహన్ పాల్గొన్నారు.



వేములవాడ: 21వ వార్డులో ఓటు అడుగుతున్న కౌన్సిలర్ నరాల శేఖర్, నాయకులు

వేములవాడ: జాతర గ్రౌండ్‌లో ఓట్లు అడుగుతున్న మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకటేశం

తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

బోయినపల్లి, అక్టోబర్ 18 : ప్రభుత్వం, ఎమ్మెల్యే సుంకె రవి శంకర్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, జడ్పీటీసీ కత్తెరపాక ఉమాకొండయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య కాంగ్రెస్ నాయకుడు మేడిపల్లి సత్యంను బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం తడగొండ, బోయినపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించిన సందర్భంగా బోయినపల్లి బస్టాండ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై తప్పుడు మాటలు మాట్లాడి, అభివృద్ధి పనులు చేయలేదనడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. మండలంలో పూర్తి స్థాయిలో అన్ని విధాలుగా అభివృద్ధి జరిగిందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దోచుకున్నారని మాట్లాడడం సరైంది కాదన్నారు. గత ఎన్నికల్లో మేడిపల్లి సత్యంకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, బురద జల్లే ఆరోపణలు చేస్తే ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని తెలిపారు. అభివృద్ధి జరిగిందా లేదా అనే దానికి బోయినపల్లి బస్టాండ్‌లో బహిరంగ చర్చకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ము, ధైర్యం ఉంటే తేదీ, సమయం చెప్పాలని డిమాండ్ చేశారు.

20న ముఖ్య కార్యకర్తల సమావేశం

చందుర్తి,అక్టోబర్18: మండల కేంద్రంలోని పురగిరి క్షత్రియ పెరుక కల్యాణ మండపంలో ఈ నెల 20న ఉదయం 10 గంటలకు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయనపల్లి వినోద్ కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరవుతున్నారని తెలిపారు. మండలంలోని నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సకాలంలో హాజరు కావాలని కోరారు.

రాధికకు బెస్ట్ బ్యుటీషియన్ నేషనల్ అవార్డు

బెస్ట్ బ్యుటీషియన్ నేషనల్ అవార్డు అందుకుంటున్న రాధిక

వేములవాడ టౌన్,అక్టోబర్ 18: వేములవాడ పట్టణానికి చెందిన గడప రాధిక -2023 సంవత్సరానికి గాను న్యూఢిల్లీకి చెందిన బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో బెస్ట్ బ్యుటీషియన్‌గా నేషనల్ అవార్డు అందుకున్నారు. వేములవాడ పట్టణంలో హన్సిని హెర్బల్ బ్యూటీ పార్లర్ వ్యవస్థాపకురాలైన రాధిక అక్టోబర్ 15న ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నారు. దేశంలోని 27 రాష్ట్రాల నుంచి 1000 మందికి పైగా డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్‌కి హాజరైనట్లు రాధిక వెల్లడించారు.

పాడి పశువుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి

కోనరావుపేట, అక్టోబర్ 18: పాడి పశువుల ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని ఈవోడీఎల్‌డీఎ కరీంనగర్ వైద్యుడు శ్రీధర్ సూచించారు. బుధవారం మామిడిపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స, దూడలకు నట్టల నివారణ మందులను అందజేయడంతో పాటు లింగ నిర్ధారిత వీర్యంపై రైతులకు అవగాహన కల్పించారు. ఇక్కడ డీఎల్‌డీఏ సూపర్‌వైజర్ జవ్వాజి రాములు గౌడ్, గోపాల మిత్రులు దినేశ్, శ్రీకాంత్, శ్రీనివాస్, ప్రశాంత్, వైద్య సిబ్బంది కనకలక్ష్మి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రోజు నరసింహాచారికి నివాళి

తెలంగాణ చౌక్, అక్టోబర్ 18: ఎర్రోజు నరసింహాచారికి జిల్లా కవులు, కళాకారుల సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. కవులు, కళాకారుల సంఘంలో సమాన గౌరవం పొంది 70 సంవత్సరాల వయస్సులో జీవన సాఫల్యం పురస్కారం అందుకున్న వ్యక్తిగా గుర్తింపు పొందారని సాహితీ సమితి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జనపాల శంకరయ్య పేర్కొన్నారు. ఇక్కడ సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య వ్యవస్థాప అధ్యక్షుడు పోశెట్టి, వెంగళ లక్ష్మణ్, బొడ్డు రాములు, మన్వాడ లక్ష్మీనారాయణ, దేవయ్య, గుమ్మడి రాజేశం ఉన్నారు.